క్లుప్తంగా

ఆరు నెలల వరకు తల్లిపాలే పట్టాలి



సత్తుపల్లిరూరల్: చెరుకుపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

సత్తుపల్లిరూరల్/వేంసూరు: బిడ్డకు ఆరు నెలల వరకు తప్పని సరిగా తల్లిపాలే పట్టించాలని.. పుట్టిన గంటలోపు ముర్రుపాలు తాగిస్తే రోగ నిరోధకశక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కొప్పుల రజిని, సూపర్‌వైజర్ కమల తెలిపారు. సత్తుపల్లి మండలం చెరుకుపల్లిలో, వేంసూరులోని మర్లపాడు అంగన్‌వాడీ కేంద్రలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ర్యాలీ, అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దీప్తి, హెచ్‌ఎం శ్రీనివాసరావు, వైద్యాధికారిని పల్లవి, ఏఎన్‌ఎం నసీమా, అంగన్‌వాడీ టీచర్లు సుశీల, కృష్ణకుమారి, రాధా, ఆశీర్వాదం, లక్ష్మీ, స్వర్ణ కుమారి, రమాదేవి, నాగేశ్వరమ్మ, వసుందర, ఆయాలు పాల్గొన్నారు.

కల్లూరు వాసికి పురస్కారం



పురస్కారం అందుకుంటున్న రుక్మిణి

కల్లూరు: కల్లూరుకు చెందిన హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షురాలు ఎనుమలు రుక్మిణియాదవ్‌కు రాణిరుద్రమ పురస్కారం లభించింది. వరంగల్‌కు చెందిన కన్నతల్లి ఫౌండేషన్ ఆధ్వర్యాన ఈ పురస్కారానికి ప్రకటించగా.. సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆమె అవార్డు స్వీకరించారు. వరంగల్‌కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, ప్రముఖులు రుక్మిణికి పురస్కారం అందజేసి సన్మానించారు.

బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ముదిగొండ: బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ ఇన్స్‌పెక్టర్ కె.గోపినాథ్ కోరారు. సోమవారం పమ్మిలో నిర్వహించిన డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీఓఎస్‌లు లక్ష్మణ్, పెరుగు నాగేశ్వరరావు, ఎస్‌పీఎం కనకయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయంలో గదిని ప్రారంభించిన ఎమ్మెల్యే

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ యార్డు పక్కన శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి దేవాలయంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం నిర్మించిన రేకుల గదిని సోమవారం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభించారు. వైరా సొసైటీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యలపై కలెక్టరేట్‌లో ఫిర్యాదు

తల్లాడ: స్థానిక సమస్యలపై బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. బీజేపీ మండల అధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు ఆధ్వర్యంలో పలు సమస్యలపై ఫిర్యాదు చేశారు. మండలానికి ఉద్యాన వనశాఖాధికారిని, పశువైద్య సిబ్బందితో పాటుగా అన్నారుగూడెంకు పర్మినెంట్ ఏఈఓను నియమించాలని ఆయన అసిస్టెంట్ కలెక్టర్ మదుసూదన్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బాలాజీ నాయక్, కృష్ణారావు, రమేష్, నాగేశ్వరరావు, సుధారకర్, నరసింహారావు పాల్గొన్నారు.

నియామకం..

ఏన్కూరు: వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శిగా భూక్యా బజార్ నియమితులయ్యారు. ఈ మేరకు స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన నామాల శ్రీనివాసరావు చర్లకు బదిలీ కాగా.. ఖమ్మం నుంచి బజార్ ఇక్కడకు వచ్చారు.

హామీలు అమలు చేయాలి

మధిర: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని రైతు సంఘం మధుర మండల కార్యదర్శి మందా సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక బోడెపుడి భవన్‌లో పాపినేని రామనర్సయ్య అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు మోహన్ రెడ్డి, కిషోర్, శివయ్య, నరసింహారావు, లాలు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఏన్కూరు: ఎన్నికల హామీలను ప్రభుత్వం అమలు చేయాలని వ్య.కా.సం జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మీ, రాములు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఉద్యమంలా స్వచ్ఛదనం - పచ్చదనం



వైరా: ర్యాలీ ప్రారంభిస్తున్న ఖమ్మం సీపీ సునీల్ దత్, ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరా/వైరారూరల్/ఏన్కూరు/పెనుబల్లి/కల్లూరు/ముదిగొండ/సత్తుపల్లిటౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమల చేస్తున్న స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఖమ్మం సీపీ సునీల్‌దత్ అన్నారు. ఈ సందర్భంగా వైరా మున్సిపాలిటీలో ఎమ్మెల్యే, సీపీ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. అదే విధంగా వైరారూరల్‌లోని గన్నవరంలో, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సోమవారం వైరా మున్సిపాలిటీలో తో పాటు.. వైరాలోని గన్నవరంలో, ఏన్కూరు, పెనుబల్లి, కల్లూరు మండలాల్లోని అన్ని పంచాయతీల్లో, మరియు ముదిగొండలోని వెంకటాపురం, ముదిగొండ, మేడేపల్లి గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా సత్తుపల్లి మున్సిపాలిటీలో ప్రజాప్రతిధులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలు పాఠశాలల్లో, ఇంటి పరిసరాల్లో.. చెత్త చెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగించారు. బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. పలు చోట్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఈనెల 9వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ సీహెచ్ వేణు, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మట్టా దయానంద్, మున్సిపల్ చైర్మన్ మహేష్, కమిషనర్ ఎం.రవిబాబు, ఏసీపీ ఎ.రఘు, ఎఫ్‌ఆర్‌ఓ స్నేహలత, ప్రాజెక్ట్ కోర్డినేటర్ ధనిశెట్టి సత్యనారాయణ, అగ్రోనామిస్ట్ పసుపులేటి రవికిరణ్, కమ్యూనిటీ ఆర్గనైజేషన్ బాలాజీ, ఎంపీపీ సామినేని హరిప్రసాద్, వైస్ ఎంపీపీ దామోదర్, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు ఎస్‌కే కమ్లి, నాయకులు నర్సిరెడ్డి, రంగారావు, రాజశేఖర్, మున్సిపల్ ఏఈ శంకర్, ఏన్కూరులో.. ఎంపీపీ వరలక్ష్మి, ఎంపీడీఓ రమేష్, వైద్యాధికారి రాములు, పెనుబల్లి పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రావు, ఎంపీటీసీ లక్ష్మీకాంత, ఏఈఓ దీపక్‌రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ నాగేశ్వరరావు, మల్టీ పర్పస్ హెల్త్ పర్సన్ అలేఖ్య, ఏఎన్ఎం కృష్ణకుమారి, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఈఓ ఎన్. నాగేశ్వరరావు, డీఎల్‌పీఓ రాంబాబు, స్పెషలాఫీసర్ సునీత, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఇస్మాయిల్, పాల్గొన్నారు.



సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి ర్యాలీలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు



ముదిగొండలో..

పదవులు శాశ్వతం కాదు..

పాలకవర్గ సభ్యులకు ఆత్మీయ వీడ్కోలు



ఎంపీపీ శంకుతుల, జెడ్పీటీసీ జగన్, పాలకవర్గ సభ్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కారేపల్లి: పదవులు శాశ్వతం కాదని, ప్రజల మన్ననలే శాశ్వతమని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. సోమవారం కారేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో.. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రమేష్ అధ్యక్షతన ఎంపీపీ మాలోత్ శకుంతల, జెడ్పీటీసీ జగన్‌నాయక్, మండల ఎంపీటీసీ సభ్యులకు ఎమ్మెల్యేతో పాటుగా గ్రామ కార్యదర్శులు, సిబ్బంది, నాయకులు ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆగస్ట్ 15న సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు వైరాకు వస్తున్న సందర్భంగా వారిని ఘనంగా ఆహ్వానించాలన్నారు. అనంతరం తమ గూడు విషయమై కారేపల్లి రైల్వే ట్రాక్ సమీపంలో నివాసముంటున్న నిరుపేద కుటుంబాలు తెలుపగా.. స్పందించిన ఆయన ఈ నెల 1న రైల్వే అధికారులు, స్థానిక తహసీల్దార్ సమక్షంలో బాధితులతో సమావేశం నిర్వహించి, న్యాయం జరిగేలా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శకుంతల, జెడ్పీటీసీ జగన్, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

తల్లాడలో..

తల్లాడ: ఐదేళ్లపాటు ప్రజా సేవకు అంకితమైన ఎంపీపీ, ఎంపీటీసీలకు ఆత్మీయ వీడ్కోలు పలికారు. వారి పదవీకాలం ముగియడంతో సోమవారం తల్లాడ మండల పరిషత్ కార్యాలయంలో వారిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓలు చంద్రమౌళి, శ్రీదేవి, జెడ్పీటీసీ ప్రమీల, ఏఓ తాజుద్దీన్, ఏపీఓ కోటయ్య, వైద్యాధికారి రత్నమనోహర్, ఏఈ అశోక్, దగ్గుల రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.



తల్లాడ: ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీలను సన్మానిస్తున్న ఉద్యోగులు

ఎంపీపీ శిరీషకు..



శిరీష దంపతులను సన్మానిస్తున్న అధికారులు

ఎర్రుపాలెం: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన దేవరకొండ శిరీషకు ఎంపీడీఓ సురేందర్, సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మన్నె ఉషాశారద, మండల పరిషత్ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

గుండెపోటుతో ఇద్దరి మృతి

ఎర్రుపాలెం/కారేపల్లి: ఎర్రుపాలెంకు చెందిన నాగినేని అమరేందర్(48) సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. మోటార్ సైకిల్‌పై తిరుగుతూ బట్టలు వ్యాపారం చేసే ఆయనకు మధ్యాహ్నం గుండెపోటు రావడంతో మృతి చెందాడు. కాగా, అమరేందర్ కుమారుడు నాగసాయి ఏఈఓగా పనిచేస్తుండగా పలువురు పరామర్శించారు. అలాగే, కారేపల్లి మండలం గుంపెళ్లగూడెంకు చెందిన యర్రబెల్లి సుధాకర్ (40) గుండెపోటుతో కుప్పకూలిపోగా కుటుంబీకులు ఆస్పత్రికి తరలించేలోగా కన్నుమూశాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

వేలం వేసిన బ్లాక్‌లను సింగరేణికి అప్పగించాలి

సత్తుపల్లిరూరల్: వేలం వేసిన సత్తుపల్లిలోని జేవీఆర్ ఓసీ-3, కోయగూడెం, శ్రావనపల్లి బొగ్గు బ్లాక్‌లను కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి సింగరేణికే అప్పగించాలని సీపీఐ ఎంఎల్ రాష్ట్ర నాయకుడు భూపాల్, నాయకులు నర్సింహారావు, నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సత్తుపల్లిలోని జేవీఆర్ ఓసీ, కిష్టారం ఓసీలలో సోమవారం సింగరేణి పరిరక్షణ బస్సుయాత్ర సత్తుపల్లికి చేరింది. సమావేశంలో నాయకులు మధు, మాచర్ల భారతి, పాండు, శ్రీను, రాజబాబు, సర్వేశ్వరరావు, లక్ష్మీనారాయణ, జ్యోతి, ఝాన్సీ పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో పొలంబాట

తల్లాడ: విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో సోమవారం తల్లాడలో రైతులతో పొలంబాట నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ వాడకం పట్ల, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తల్లాడ ఏడీఈ ఖాదర్‌బాబా అవగాహన కల్పించారు. రైతులు నాణ్యమైన ఐఎస్ఐ పంపుసెట్లు, సర్వీస్ వైర్లు, ఫీజులు వాడాలన్నారు. కార్యక్రమంలో ఏఈ రాజేష్, సిబ్బంది, రైతులు శ్రీనివాసరెడ్డి, అప్పిరెడ్డి, నారాయణరెడ్డి, రాము, వెంకటేశ్వరరావు, వెంకట్‌రెడ్డి, నాగయ్య పాల్గొన్నారు.

బోనకల్ బస్టాండ్ పరిశీలన

బోనకల్: మండల కేంద్రంలోని బస్టాండ్‌ను ఆర్టీసీ డిపో మేనేజర్ దినేష్‌కుమార్ సోమవారం పరిశీలించారు. గత కొద్దిరోజుల నుంచి బస్టాండ్‌కు బస్సులు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని బస్టాండ్ అభివృద్ధి కమిటీ సభ్యుడు సత్యనారాయణ డీపో మేనేజర్‌కు వివరించగా.. సమ్యను పరిష్కరిస్తానన్నారు. ఈ క్రమంలో బస్టాండ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు గోపి, కృష్ణ, వజీర్, శ్రీను, వేలాద్రి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 8న మహిళలకు పరీక్ష

సత్తుపల్లిరూరల్: కొత్తగూడెం ఏరియా పరిధిలో సింగరేణి సేవా సమితి ద్వారా వృత్తి శిక్షణ పొందిన మహిళలకు ఈనెల 8న పరీక్ష నిర్వహించనున్నట్లు ఏరియా జీఎం ఎం.షాలేంరాజు తెలిపారు. 2023–24లో టైలరింగ్, మగ్గం వర్క్ కోర్సుల్లో శిక్షణ తీసుకున్న కిష్టారం, పీ.వీ.నర్సింహారావు కాలనీ, ఎన్టీఆర్‌నగర్ ప్రాంత మహిళలు గురువారం ఉదయం 9:30నుంచి 12గంటల వరకు జరిగే పరీక్షకు హాజరుకావాలని కోరారు. ఉత్తీర్ణత సాధించిన వారికి హైదరాబాద్‌లోని ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయం ద్వారా సర్టిఫికెట్లు జారీ చేస్తామని తెలిపారు.

ప్రియాంకకు సన్మానం

ఎర్రుపాలెం: మండల కేంద్రంలోని సర్దార్ జమలాపురం కేశవరావు మెమోరియల్ జూనియర్ కళాశాలలో సోమవారం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉద్యోగం పొందిన బనిగండ్లపాడు గ్రామానికి చెందిన ప్రియాంకను, ఆమె తండ్రి పిచ్చిరెడ్డిని కళాశాల డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మిరియాల శ్యాంప్రసాద్, నాగేశ్వరావు పాల్గొన్నారు.

మహనీయుల విగ్రహాలు ఆవిష్కరణ



గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న జెడ్పీ చైర్మన్ కమల్‌రాజు, తదితరులు

కల్లూరురూరల్: కల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సు కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించడం మహాభాగ్యమన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన 18మంది ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అజయ్‌కుమార్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఇస్మాయిల్, తహసీల్దార్ సాంబశివుడు, డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీఓ చంద్రశేఖర్, ఎంపీఓ సురేష్‌బాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కమ్యూనిస్టులతోనే సామాజిక న్యాయం

కొణిజర్ల: దేశంలో కమ్యూనిస్టులతోనే సామాజిక న్యాయం సాధ్యమైందని సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం కొణిజర్లలో సీపీఐ సీనియర్ నాయకుడు దొండపాటి వెంకయ్య వర్ధంతి సందర్భంగా ఆయన హాజరై వెంకయ్య స్మారక స్తూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బూర్జువా మతతత్వ పార్టీలు ఒకస్థాయికి వచ్చి ఆగిపోతున్నాయన్నారు. ప్రజా సమస్యలు ఉన్నంతకాలం కమ్యూనిస్టు పార్టీలు ఉంటాయన్నారు. డిసెంబర్ 16 నాటికి సీపీఐ పుట్టి వందేళ్లు నిండుతాయన్నారు. ఇన్ని సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై పోరాడిన పార్టీ సీపీఐ అన్నారు. గెలిచినా.. ఓడినా ఎర్రజెండా తరుపునే ఉండాలనే లక్ష్యంతో రాబోవు నాలుగేళ్లు పని చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా నాయకులు రమేష్, జితేందర్‌రెడ్డి, రామారావు, రమేష్, సీతారాములు, పీవీరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

విరాళాలు సేకరణ

చింతకాని/ఎర్రుపాలెం/కొణిజర్ల: కేరళ రాష్ట్రంలోని వయనాడ్ వరద బాధితుల సహాయార్థం సీపీఎం నాయకులు చింతకాని, ఎర్రుపాలెం, కొణిజర్ల మండలాల్లో సోమవారం విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నిరాశ్రయులయిన వరద బాధితులను ఆదుకునేందుకే విరాళాలను సేకరించడం జరుగుతుందని, మరింత మంది దాతలు ముందుకొచ్చి వారికి సాయం అందించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శులు గోపాలరావు, వీరయ్య, కుటుంబరావు, సీపీఎం నాయకులు జానికిరాములు, కృష్ణమూర్తి, వీరబాబు, రమణ, మాధవరావు, శ్రీనివాసరావు, తాళ్లపల్లి కృష్ణ, బోయినపల్లి శ్రీనివాసరావు, వేముల సాంబ, మోత్కూరి వెంకటేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

'దిగజారుతున్న రైతుల ఆర్థిక పరిస్థితి'

వైరారూరల్: దేశంలో రోజు రోజుకు రైతుల ఆర్థిక పరిస్థితి దిగజారుతుందని నల్గొండ మాజీ శాసనసభ్యుడు, రైతునేత నంద్యాల నరసింహారెడ్డి అన్నారు. సోమవారం వైరాలోని సాయిబాబా ఫంక్షన్‌హాల్‌లో మల్లెంపాటి వీరభద్రరావు అధ్యక్షతన నిర్వహించిన అమరజీవి బోడేపూడి వెంకటేశ్వరరావు వర్ధంతి సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. పాలక ప్రభుత్వాలు రైతుల సమస్యలను పరిష్కరించడం లేదన్నారు.

అనంతరం గండగలపాడులోని బోడేపూడి స్మారక స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొంతు రాంబాబు, చలపతిరావు, పకీరమ్మ, సుధాకర్, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయండి



చెక్‌డ్యాం పనుల మ్యాప్‌ను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

వైరా/వైరారూరల్: అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ త్వరగా పూర్తిచేయించాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మండలంలోని స్నానాల లక్ష్మీపురంలో సోమవారం సాయంత్రం పర్యటించిన ఆయన నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షించారు. వైరా నదిపై రూ. 4.67 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న చెక్‌డ్యాం పనులపై సూచనలు చేశారు. ప్రస్తుతం ఉన్న లోలెవల్ వంతెన కంటే అడుగున్నర ఎత్తులో నిర్మాణానికి ఏర్పాటుచేయగా మరో ఆరు అంగుళాల ఎత్తు పెంచాలని సూచించారు. అలాగే, స్నానాల లక్ష్మీపురంలో శివరాత్రి జాతర సమయాన భక్తులకు ఇబ్బంది లేకుండా రూ.66లక్షలతో నిర్మించే స్నానఘట్టాల్లో నాణ్యత పాటించాలని తెలిపారు. ఆతర్వాత వైరా నది వరద గ్రామంలోకి రాకుండా రూ.7.67కోట్లతో నిర్మించే రక్షణ గోడ పనులపై డిప్యూటీ సీఎం సూచనలు చేశారు. నీటిపారుదల ఎస్‌ఈ నర్సింగరావు, సీఈ విద్యాసాగర్, ఈఈ బాబురావు, డీఈ శ్రీనివాసరావు, కాంగ్రెస్ జిల్లా, మండల అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, శీలం వెంకటనర్సిరెడ్డి, నాయకులు దొడ్డా పుల్లయ్య, మట్టూరి కృష్ణారావు, మల్లు రామకృష్ణ, పమ్మి అశోక్ పాల్గొన్నారు.

9న కాల్వల ఆధునీకరణకు శంకుస్థాపన..

వైరా రిజర్వాయర్ కాల్వల రెండో దశ ఆధునీకరణ పనులకు ఈనెల 9వ తేదీన శంకుస్థాపన చేయనున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారని సమాచారం. రూ.42.10 కోట్లతో సీసీ గైడ్ వాల్స్‌ల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు చేపట్టనుండగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించినట్లు తెలిసింది.

కాంగ్రెస్‌లో చేరిన ముదిగొండ జెడ్పీటీసీ..

ముదిగొండ: ముదిగొండ జెడ్పీటీసీ పసుపులేటి దుర్గ సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. మధిరలోని క్యాంపు కార్యాలయంలో దుర్గ – వెంకట్ దంపతులకు డిప్యూటీ సీఎం భట్టి కాంగ్రెస్ కండువాలు కప్పారు. బీఆర్‌ఎస్ నుంచి గెలిచిన ఆమె పదవీ కాలం ముగియడానికి ఒక రోజు ముందు కాంగ్రెస్‌లో చేరడం గమనార్హం. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆమె పార్టీలోచేరేందుకు యత్నించినా నేతలు ససేమిరా అనడంతో జాప్యం జరిగినట్లు చెబుతున్నారు.

రుణమాఫీ చెక్కులు పంపిణీ

కారేపల్లి: రుణమాఫీ అయిన రైతులకు ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ చెక్కులు పంపిణీ చేశారు. సోమవారం కారేపల్లిలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో సహకార విశాల పరపతి సంఘం(సొసైటీ) ఆధ్వర్యంలో.. సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండేలా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు మంగీలాల్, పాలకవర్గ సభ్యులు ఐలయ్య, హీరాలాల్, రోశయ్య, రామారావు, ఉపేందర్, శ్రీనివాస్, పాప, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బోనకల్: మండలంలోని నారాయణపురం సహకార సంఘంలో రుణమాఫీ అయిన రైతులకు సోమవారం డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సహకార సంఘం అధ్యక్షుడు నాగప్రసాద్, సుధాకర్‌రావు, పెద్దబీరవల్లి సంఘ అధ్యక్షుడు కోటేశ్వరరావు, డైరెక్టర్లు, బ్రాంచ్ మేనేజర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



బోనకల్: రైతులకు చెక్కులు అందిస్తున్న డీసీసీబీ చైర్మన్ వెంకటేశ్వరరావు

ఉచిత వైద్యశిబిరం విజయవంతం

మధిరరూరల్: దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పృథ్వీరాజ్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మంపాడు బీసీ కాలనీలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. గ్రామ పంచాయతీ కార్యదర్శి పవన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో ఆయనతో పాటుగా వైద్యులు వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. అనంతరం వైద్య సిబ్బంది గ్రామంలోని ఇంటింటికీ తిరిగి పరిసరాల పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు.

ఆళ్లపాడులో..

బోనకల్: మండలంలోని ఆళ్లపాడు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి స్రవంతి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో జ్వరాల తీవ్రత అధికంగా ఉందని, ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వారానికి రెండు సార్లు డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని కార్యదర్శికి సూచించారు. ఇంటింటికి తిరిగి జ్వర సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.



బోనకల్: ఆళ్లపాడులో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

ఆర్థిక సాయం

సత్తుపల్లిరూరల్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో ఏఐటీయూసీ మండల కార్యవర్గ సభ్యుడు ఎస్‌కె రహీంతుల్లా ఎడమకాలు విరిగింది. దీంతో ఆయనకు సోమవారం మధ్యాహ్నభోజన వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మటూరి రామకృష్ణ, తడికమళ్ల యోబు, తెల్లావారపు రామారావు, మహాదేవ లక్ష్మి, షేక్ రహీమ్‌మున్నీ, జక్కంపూడి వెంకటలక్ష్మి, రావి శివకుమార్, జయమ్మ, సత్యవతి పాల్గొన్నారు.

ఆర్టీసీ హమాలీ కుటుంబానికి..

సత్తుపల్లిటౌన్: ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్ హమాలీ మేస్త్రి కర్నాటి ధర్మ కుటుంబానికి ఆర్టీసీ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, స్థానికులు కలిసి రూ.50వేలను సోమవారం అందించారు. అనంతరం ధర్మ చిత్రపటానికి టీజీఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మట్టా దయానంద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సుబ్బారావు, తిరుపతయ్య, బాలస్వామి, శ్రీను, కుమార్, సుధాకర్, ఇజ్రాయిల్, నారాయణ, పి.వి.రావు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు వితరణ..

తల్లాడ: తల్లాడ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం అన్నారుగూడెం స్కూల్ 9,10 తరగతి విద్యార్థులకు నోట్ పుస్తకాలను వితరణగా అందజేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు బెల్లంకొండ ఆంజనేయులు మాట్లాడుతూ.. ఈ పుస్తకాలను పాఠశాల పూర్వ విద్యార్థి దారా శ్రీనివాసరావు అందించారని తెలిపారు. కార్యక్రమంలో శీలం వెంకట్‌రెడ్డి, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మువ్వా విజయబాబుకు సత్కారం

సత్తుపల్లిటౌన్: టీజీ ఐడీసీ చైర్మన్ మువ్వా విజయబాబు సోమవారం సత్తుపల్లిలో కాంగ్రెస్ నాయకుడు మట్టా దయానంద్‌ను కలిశారు. ఈ సందర్భంగా విజయబాబును శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆత్మకమిటీ చైర్మన్ ఆనంద్, ముత్తారెడ్డి, కమల్‌పాషా, నర్సింహారావు, ప్రసాద్, చెన్నారావు, చందర్‌రావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజావాణికి దరఖాస్తుల వెల్లువ

కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఆదేశాల మేరకు పలు మండలాల్లోని తహసీల్దార్ కార్యాలయాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి దరఖాస్తులు వెల్లువలా వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజలు నుంచి దరఖాస్తులు తహసీల్దార్లు, మున్సిపల్ అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్లు మాట్లాడుతూ.. దరఖాస్తుదారులకు రసీదు ఇవ్వటం జరిగిందని, ఇక ఆన్‌లైన్‌లో నమోదు చేసి శుక్రవారం సమీక్ష నిర్వహించి సమస్యను పరిష్కరించటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిరూరల్: దరఖాస్తు స్వీకరిస్తున్న తహసీల్దార్ యోగేశ్వరరావు



బోనకల్: దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆర్డీఓ గణేష్



కొణిజర్ల: దరఖాస్తులు స్వీకరిస్తున్న తహసీల్దార్ తఫ్జల్ హుస్సేన్



ఏన్కూరులో..